www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH SOCIAL STUDIES MODEL PAPER (PAPER - II)

### (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. **PART A & B** గరిష్ఠ మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

## PART – A

### సెక్షన్ – I

**సూచన: కింది నాలుగు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** $4 \times 1 = 4$

**1.** మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత, భవిష్యత్ యుద్ధాల నివారణకు నానాజాతి సమితిని ఏర్పాటు చేసినప్పటికీ, రెండో ప్రపంచ యుద్ధం తప్పలేదు. ఈ పరిస్థితికి దారితీసిన ఏవైనా రెండు ప్రత్యేక అంశాలను రాయండి.

**2.** దేశ విభజన తర్వాత హిందువులు, ముస్లింలు ఎలాంటి బాధాకరమైన పరిస్థితులు ఎదుర్కొన్నారు?

**3.** సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని ప్రశంసించండి.

**4.** రెండు ప్రపంచ యుద్ధాల వల్ల మానవ జాతికి జరిగిన నష్టాలను రాయండి.

### సెక్షన్ – II

**సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** $5 \times 2 = 10$

**5.** భారతదేశ స్వాతంత్ర్యానికి ముందు 1947 ఫిబ్రవరిలో మౌంట్‌బాటన్ తీసుకున్న నిర్ణయాలపై మీ అభిప్రాయం రాయండి.

**6.** గత వేసవిలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడానికి ప్రధాన కారణం- సూర్యుడి హానికర కిరణాలను అడ్డుకునే ఓజోన్ పొర, కాలుష్యం వల్ల దెబ్బతినడమేనని శాస్త్రజ్ఞులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఓజోన్ పొర పరిరక్షణకు మీరు అందించే సూచనలేవి?

**7.** భారతదేశ చిత్తు పటాన్ని గీసి దానిలో మీరు నివసిస్తున్న రాష్ట్ర పటాన్ని గీయండి.

**8.** రెండో ప్రపంచ యుద్ధానికి హిట్లర్ ప్రధాన కారకుడైనప్పటికీ, అతడిలోని ఏ లక్షణాల పట్ల జర్మన్ ప్రజలు ఆకర్షితులయ్యారు?

**9.** భారతదేశంలో అనేక రకాల కులాలు, మతాలు ఉన్నాయి. భారతీయులందరిలో జాతీయతా భావం పెంపొందించడానికి మీరు ఇచ్చే సూచనలేవి?

### సెక్షన్ – III

**సూచనలు: 1) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**2) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) ఉంది.** $4 \times 4 = 16$

**10.** ప్రాచీన సంప్రదాయాలు, విదేశీ శక్తులను చైనాలోని యువకులు వ్యతిరేకించడానికి ఏ ఏ అంశాలను మీరు కారణాలుగా పేర్కొంటారు?

**లేదా**

జర్మనీలో నాసిజం ప్రాబల్యం పెరగడానికి దారితీసిన పరిస్థితులేవి?

www.eenadupratibha.net

**11.** ఏ రెండు సంఘటనలూ ఒకేరకంగా ఉండవు. 20వ శతాబ్దంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు సదృశ్యమైనవి కావు. వీటి మధ్య 21 సంవత్సరాల వ్యవధి ఉంది. అంతేకాకుండా ఆర్థిక పరిస్థితులు, దౌత్యపరమైన కూటములు, ఆయుధ సామగ్రి లాంటి వాటిలో ఎన్నో తేడాలున్నాయి.

పై పేరా చదివి కింది ప్రశ్నకు జవాబు రాయండి.

ప్రశ్న: రెండు ప్రపంచ యుద్ధాల మధ్య తేడాలు, పోలికలను వ్యాఖ్యానించండి.

**లేదా**

**కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నకు సమాధానాన్ని రాయండి.**

తీవ్ర మాంద్యం 1929 చివరలో మొదలై దాదాపు రెండో ప్రపంచ యుద్ధం మొదలు (1939) వరకు కొనసాగింది. ప్రపంచ వ్యాప్తంగా సాధారణ ప్రజానీకం, ప్రభుత్వాలు కూడా ప్రభావితం అయ్యాయి. అమెరికాలో స్టాక్ మార్కెంట్ కుప్ప కూలడం.... లాంటి పరిణామాలు అనతి కాలంలోనే దాదాపుగా అన్ని దేశాలను ప్రభావితం చేశాయి.

ప్రశ్న: తీవ్రమాంద్యం వల్ల జరిగిన పరిణామాలపై వ్యాఖ్యానించండి.

**12.** కింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| రెండో ప్రపంచ యుద్ధం | 1939 |
| భారత ప్రభుత్వం చట్టం | 1935 |
| కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం | 1937 |
| కాంగ్రెస్ ప్రభుత్వాల రాజీనామా | 1939 |
| కాంగ్రెస్ వ్యక్తిగత సత్యాగ్రహాలు | 1940 – 1941 |

a) రెండో ప్రపంచ యుద్ధం మొదలైనప్పుడు భారతదేశంలో పలు రాష్ట్రాలు ఏ ప్రభుత్వ పాలనలో ఉన్నాయి?

b) కాంగ్రెస్ వ్యక్తిగత సత్యాగ్రహాలు ఎప్పుడు జరిగాయి?

c) 1937లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు 1939లో ఎందుకు రాజీనామా చేశాయి?

d) బ్రిటిష్ పార్లమెంటు భారత ప్రభుత్వ చట్టాన్ని ఎప్పుడు ఆమోదించింది?

**లేదా**

కింది పట్టికను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

**కాలపట్టిక**

| | |
|---|---|
| లాంగ్ మార్చ్ | 1934 – 1935 |
| చైనా పై జపాన్ దండయాత్ర | 1937 – 1945 |
| అమెరికాకు జపాన్ దాసోహం | 1945 ఆగస్టు |
| చైనా గణతంత్ర ఏర్పాటు | 1949 |

a) **లాంగ్‌మార్చ్** ఎందుకు నిర్వహించారు?

b) చైనా గణతంత్ర రాజ్యంగా ఎప్పుడు ఏర్పాటైంది?

c) ఏ సంఘటనతో అమెరికాకు జపాను దాసోహమైంది?

d) 1937 – 1945లో జరిగిన సంఘటన ఏది?

**13.** మీకు ఇచ్చిన అవుట్‌లైన్ ప్రపంచ పటంలో కింది పేరాలో పేర్కొన్న దేశాలను గుర్తించండి.



చైనాలో సన్–యెట్–సేన్ గణతంత్ర విప్లవం సాధించిన తర్వాత **వియత్నాం**లో కూడా అక్కడి ప్రజలు ప్రేరణ పొందారు. చాలా మంది విద్యార్థులు ఆ కాలంలో కొత్త రాజకీయ భావాల గురించి తెలుసుకోవడానికి **చైనా**, **ఫ్రాన్స్**, **రష్యా** దేశాలకు వెళ్లసాగారు.

**లేదా**

కిందివాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1. బోల్షివిక్ విప్లవం సంభవించిన దేశం
2. తైవాన్‌కు అతి సమీపంలోని దీవుల సముదాయం
3. అమెరికా, యూరప్ ఖండాల మధ్యనున్న సముద్రం
4. వలసల్లో అగ్రగామిగా ఉన్న దేశం



www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **PART – B** మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$20 \times \frac{1}{2} = 10$

**14.** ప్రస్తుతం ఒక దేశం రెండో దేశంతో దురహంకారపూరితంగా ప్రవర్తిస్తే రెండో దేశం ఏం చేయాలి? ( )

A) తాను కూడా దురహంకారపూరితంగా వ్యవహరించాలి

B) ఇచ్చి పుచ్చుకునే ధోరణిని ప్రదర్శించాలి

C) సైన్యాన్ని, ఆయుధ సామగ్రిని పెంచుకోవాలి

D) రాజకీయ చర్చల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలి

**15.** కింద పేర్కొన్న జర్మనీ నియంత హిట్లర్ చర్యల్లో మీరు దేన్ని ప్రశంసిస్తారు? ( )

A) ఆర్య జాతి ఆధిపత్యం నెలకొల్పుతానని వాగ్దానం చేయడం

B) ప్రజలను కదిలించే అద్భుత ప్రసంగాలు ఇవ్వడం

C) రాజకీయ ప్రత్యర్థులను అరెస్ట్ చేయడం

D) పొరుగు దేశాలతో యుద్ధాలు చేయడం

**16.** నైజీరియాలోని చమురు వనరుల్లో అధిక భాగం ఆగ్నేయ భాగంలో ఉన్నాయి. చమురు లాభాల్లో అధిక భాగం తమకు చెందాలని ఆ ప్రాంత ఈబూలు భావిస్తారు. ఈ సమస్యకు సరైన పరిష్కారం ఏమిటి? ( )

A) చమురు లాభాలు బహుళజాతి కంపెనీలు పొందడం

B) ఆ ప్రాంత ప్రజలే అధిక లాభాలు పొందడం

C) ఒక ప్రాంత సహజ వనరులను ఆ ప్రాంత అభివృద్ధికే ఉపయోగించడం

D) సహజ వనరులు దేశ సంపద కాబట్టి దేశ ప్రజలందరికీ చెందడం

**17.** "20వ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన వ్యక్తిగా మహాత్మాగాంధీ గుర్తింపు పొందారు" ఎందుకంటే... ( )

A) శాసనోల్లంఘన ఉద్యమం నిర్వహించడం

B) క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించడం

C) సత్యాగ్రహం, అహింసా మార్గాల ద్వారా ప్రపంచ ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడపడం

D) ఉద్యమ కాలంలో పలుమార్లు జైలుశిక్ష అనుభవించడం

**18.** ప్రపంచ శాంతికి సంబంధించిన కరపత్రంలో ఉండదగిన అంశం ( )

A) వివాదాలను శాంతియుత చర్యల ద్వారా పరిష్కరించడం

B) పేదరికాన్ని నిర్మూలించడం

C) మలేరియాను నిర్మూలించడం

D) స్త్రీ, శిశు అక్రమ రవాణా నిరోధం

**19.** మొదటి ప్రపంచ యుద్ధ కాలం ( )

A) 1914 – 1918 B) 1914 – 1919

C) 1939 – 1942 D) 1939 – 1945

**20.** ప్రచ్ఛన్న యుద్ధం అంటే... ( )

A) అణు యుద్ధం
B) మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం
C) సంప్రదాయ యుద్ధం
D) అంతరిక్ష యుద్ధం

**21.** 1947లో సంస్థానాలను విలీనం చేసే బాధ్యతను ఎవరికి అప్పగించారు? ( )

A) సర్దార్ వల్లభాయ్ పటేల్
B) మహాత్మాగాంధీ
C) అంబేద్కర్
D) జవహర్‌లాల్ నెహ్రూ

**22.** చైనా కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాది వేసిన అంశాలు ( )

A) మంచూ వంశం
B) పంచవర్ష ప్రణాళికలు
C) భూసంస్కరణలు, జాతీయీకరణ
D) సామ్రాజ్యవాదం

**23.** ఫాసిజం కిందివాటిలో ఏ దేశానికి సంబంధించింది? ( )

A) జర్మనీ
B) రష్యా
C) జపాన్
D) ఇటలీ

**24.** జర్మనీలో నియంతృత్వం ఏ చట్టం ద్వారా ఏర్పడింది? ( )

A) ఎటాకింగ్ యాక్ట్
B) ఎనేబ్లింగ్ యాక్ట్
C) కొమిన్ టర్న్
D) కమ్యూనిస్టు

**25.** మహిళలు "ప్రాతివత్యం, రూపం, మాట, పని" అనే నాలుగు అంశాలపై దృష్టి పెట్టాలన్నది ఎవరు? ( )

A) సన్-యెట్-సేన్
B) మావోజెడాంగ్
C) చియాంగ్ కైషేక్
D) హోచిమిన్

**26.** రాజ్‌ఘాట్ (గాంధీజీ సమాధి) ఎక్కడ ఉంది? ( )

A) గుజరాత్
B) ఢిల్లీ
C) పశ్చిమ బంగా
D) మహారాష్ట్ర

**27.** మడ అడవులు ఎక్కడ పెరుగుతాయి? ( )

A) సముద్రతీయ ప్రాంతాలు
B) గ్రామాలు
C) పట్టణాలు
D) ఖాళీ ప్రదేశాలు

**28.** 'మూడో ప్రపంచ యుద్ధం' సంభవిస్తే... ( )

A) విపరీతమైన ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తుంది
B) కొన్ని దేశాలు తుడిచిపెట్టుకుపోవచ్చు
C) గెలిచిన, ఓడిన దేశాలన్నీ నష్టపోతాయి
D) పైవన్నీ

**29.** కిందివాటిలో సన్-యెట్-సేన్‌కి సంబంధించి సరైంది ఏది? ( )

1) ఆధునిక చైనా నిర్మాత
2) ఇతడి సిద్ధాంతాలు సన్, మిన్, చుయి

A) 1 సరైంది
B) 2 సరైంది
C) 1, 2 సరైనవి కావు
D) 1, 2 సరైనవి

**30.** కిందివాటిలో నైజీరియాలో నివసించని తెగ ( )

A) హౌసా – ఫులాని B) మసాయి C) యెరుబా D) ఈబో

**31.** రష్యాలో లెనిన్ తర్వాత కమ్యూనిస్టు పార్టీకి నాయకుడైన వ్యక్తి- ( )

A) స్టాలిన్ B) చర్చిల్ C) పుతిన్ D) హోచిమిన్

**32.** **ఏజెంట్ ఆరెంజ్** అంటే... ( )

A) ఆరెంజ్ పండ్ల తోట B) పండ్ల తోటలకు వేసే ఎరువు

C) మొక్కలను చంపే విషం D) ఏదీకాదు

**33.** **ఆర్**.ఎస్.ఎస్.ను విశదీకరించండి- ( )

A) రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం B) రాష్ట్రీయ సేవక్ సంఘం

C) రాష్ట్రీయ సోషల్ సర్వీస్ D) రాష్ట్రీయ సేవక్ సర్వీస్

## పార్టు – B జవాబులు

14-D; 15-B; 16-D; 17-C; 18-A; 19-A; 20-B; 21-A; 22-C; 23-D; 24-B; 25-C; 26-B; 27-A; 28-D; 29-D; 30-B; 31-A; 32-C; 33-A.

రచయిత: బొమ్మిడి నారాయణరావు

www.eenadupratibha.net